## ‘బండారి’ని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

### ఈసీనగర్ ప్రచారంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



చర్లపల్లి డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, నవంబర్ 8 : నియోజకవర్గ ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్, మహాలక్ష్మినగర్, కుషాయిగూడ ప్రాంతాల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చిన వాటిని గెలిచిన తరువాత అమలు చేస్తామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీలు ఖాళీ అయ్యాయని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి పక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

## అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన ఎంఐఎం నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

మణికొండ, నవంబర్ 8 : అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. నార్సింగి, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు మహమూద్ ఆధ్వర్యంలో సీనియర్ నేత యాసిన్‌తో పాటు 200 మంది బుధవారం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని, మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తాక్, బీఆర్‌ఎస్ నేతలు సైయిద్, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తాం

దుండిగల్, నవంబర్ 8 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీజెండాను ఎగురవేస్తామని ప్రభుత్వ విప్, నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్‌రాజు అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లోని కేజీఆర్ కన్వెన్షల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో నిజాంపేట్ నగర టీడీపీ అధ్యక్షుడు అనిల్ కరుటూరితో పాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు,ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా, అబద్దాలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పార్టీలో చేరినవారిలో ప్రగతినగర్ టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కిరణ్ తలసాని, తెలుగు యువత అధ్యక్షుడు దిలీప్‌వర్మ, కార్యదర్శి గంగాధర్, శ్రీకాంత్‌రెడ్డి, సురేశ్‌యాదవ్, నర్సింగరావు, బాలనర్సమ్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, రవికిరణ్ , బాలాజీ నాయక్, దివాకర్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పిన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

# మైనంపల్లికి ఓటుతో బుద్ధి చెప్పండి

- మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్‌వన్
- ఎంపీగా గెలిచి మల్కాజిగిరిని పట్టించుకోని రేవంత్‌రెడ్డి
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి మల్లారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, మంత్రి మల్లారెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 8 : రౌడీయిజం పేరు తెచ్చుకున్న మైనంపల్లికి, మంచి పేరు ఉన్న మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మైనంపల్లికి ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాబోతుంది.. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు.. అని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నేరేడ్‌మెట్ సరస్వతీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ కార్పొరేటర్ కే శ్రీదేవి హన్మంతరావు, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి వారి అనుచరులతో కలిసి మంత్రులు హరీశ్ రావు, మల్లారెడ్డి, అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. మల్కాజిగిరిని దత్తత తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తానని, మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలన్నారు. మైనంపల్లి నోరుందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. తనకు ఆయన లాగా దిగజారుడు మాటలు మాట్లాడటం రాదన్నారు. ఈ ప్రాంత వాసుల రెగ్యులరైజ్ సమస్యను పరిష్కరించాలని దరఖాస్తులు ఇచ్చారని గుర్తు చేశారు. పదేండ్లు ఉన్న హన్మంతరావు వారి సమస్యలు పట్టించుకోలేదన్నారు. రాజశేఖర్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తే సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ, తాగునీరు, కరెంట్ కష్టాలు తీర్చారని స్పష్టం చేశారు. దొరల తెలంగాణ అని కాంగ్రెస్ నేత విమర్శించడాన్ని మంత్రి దుయ్యబట్టారు. కేసీఆర్‌లో దొరతనం లేదని, ఆయన ప్రేమ...దయాగుణంతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని అన్నారు. తలసరి అదాయం, ధాన్యం ఉత్పత్తి, ఐటీ ఉద్యోగాల కల్పన ప్రతి రంగంలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దారన్నారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కోటి మందికి రూ.5లక్షల బీమా అమలు, గ్యాస్ సిలిండర్ రూ.400లకే అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. కాంగ్రెస్ లాంటి దోపిడీ దొంగలకు కాకుండా సంపద పెంచాలి...పేదలకు పంచాలి అనే నినాదంతో ముందుకు సాగుతున్న కేసీఆర్ సర్కారుకు మరో సారి అండగా నిలబడాలని కోరారు. ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి నాలుగేండ్లుగా మల్కాజిగిరిని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు.

- కాగా.. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన యువకులు కార్పొరేటర్ శారదామనోధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు.
- అలాగే మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో సంఖేపల్లి సుధాకర్ శర్మ, సుమలత శర్మ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి దాదాపు 70 మంది నాయకులు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

## మర్రి రాజశేఖర్ రెడ్డిని మెజార్టీతో గెలిపించండి : మంత్రి మల్లారెడ్డి



మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మల్కాజిగిరికి చెడు పోయి.. మంచిరోజులు వచ్చాయన్నారు. ఎమ్మెల్యేకు రూ.6కోట్లు నిధులు వచ్చాయి.. కానీ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. ఇక్కడి కార్యకర్తలు, నాయకులను భయపెట్టి, భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. నేరేడ్‌మెట్ మాజీ కార్పొరేటర్ కే.శ్రీదేవి హన్మంతరావు తిరిగి బీఆర్‌ఎస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్ రెడ్డి, కార్పొరేటర్లు మీనా ఉపేందర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, అంజయ్య, పరశురాంరెడ్డి, వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే..

అల్లాపూర్, నవంబర్ 8 : అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకే స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వివిధ కుల, సంక్షేమ సంఘాల నాయకులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. గాయత్రీనగర్‌లో నిర్వహించిన రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీకి నాయకుడు కాయితి యాదవరెడ్డికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే రామారావునగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సురేశ్, జైకుమార్, కిరణ్, తిరుమల్ ఆధ్వర్యంలో 42 మంది ఎమ్మెల్యే మాధవరం సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.



బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

# ఎల్బీనగర్‌లో ఆ ఇద్దరూ 420లే !

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




బీఎన్‌రెడ్డినగర్ యువత ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 8 : ఎల్బీనగర్ అసెంబ్లీ బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్, బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఇద్దరూ 420లేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన పలు ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొని సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... మధుయాష్కీ కనల్టెన్సీ ద్వారా తప్పుడు డాక్యుమెంట్లతో విద్యార్థులను అమెరికాకు పంపిన బాగోతం బయటపడి స్పష్టంగా పోలీస్‌స్టేషన్‌లో 420 కేసు నమోదైందన్నారు. ఇది నా ఆరోపణ కాదని, గోనే ప్రకాశ్ రావు చేసిన ఆరోపణ అని అన్నారు. నిజామాబాద్‌లో ఓ వ్యక్తి వద్ద డబ్బులు తీసుకుని ఇవ్వకుండా కొట్టిన కేసు ఉందన్నారు. అలాగే సామ రంగారెడ్డి పై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఓ ప్రాపర్టీ ఫోర్జరీ కేసులో 420 కేసు నమోదైందన్నారు. ఈ నాయకులు రేపు శాసనసభ్యులైతే ప్రజలకు ఏమి మేలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. సొంత నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీచేసే పరిస్థితి లేక మధుయాష్కీ గౌడ్ ఎల్బీనగర్‌కు వచ్చాడని విమర్శించారు. తాను స్థానికుడిని కాదని అవాకులు, చెవాకులు పేలుతున్నారని... 1986లోనే అక్బర్‌బాగ్ కార్పొరేటర్‌గా గెలిచానని సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. మలక్‌పేట నియోజకవర్గంలోని అక్బర్‌బాగ్ డివిజన్ నుంచి రెండు మార్లు కార్పొరేటర్‌గా, ఒకసారి హుడా చైర్మన్‌గా, రెండు మార్లు ఎమ్మెల్యేగా, మరో వారు మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేశానని తెలిపారు. తానేంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసనని పేర్కొన్నారు.